# మహాదేవుడిగారి మహిషం

ఎమ్. వి. వి. సత్యనారాయణ

"ఏమండోయ్, త్వరగా రండి. శుభవార్త !"

అరచింది తాయారు. మహాదేవుడి చేతిలోని చెంబు జారి పడింది. జారి పడిన చోట పొరపాటున అతడి కాలి వేళ్ళు వుండటం తటస్థించింది. ఇంకేముంది మహాదేవుడు ఆర్తనాదం చేశాడు.

"ఏమిటండి ? శుభవార్తంటే కేక పెడతారేం ? ఎవరో పోయినట్టుగా." వటింట్లోంచి బయటపడింది తయారు. ఆమె కంటికి నాపరాయి దరిదాపులలో చెంబు బోర్లపడి వుండటమూ, సదరు చెంబు కించిత్తు సొట్టపడి వుండటమూ కనిపించాయి. దరిమిలా మహాదేవుడు ఏడుపు బిగపట్టిన మొహం అక్కడే వున్నట్టు తోచింది

"హవ్వ... నిక్షేపంలాంటి చెంబు ! వదులు చేతులా మీవి ? మీకంటె చిన్నపిల్ల నయం !" నడుంమీద చేతులుంచుకుంది ఆమె.

మహాదేవుడికి కోపం నషాలానికి యించుమించుగా అంటింది. బాధను ఓర్చుకుంటున్నట్టు మూలుగు ఒకటి అతడి గొంతు ప్రాంతంలోంచి దూసుకువచ్చింది.

"నా కాలి వేళ్ళ చిట్లాయి" అన్నాడు మహాదేవుడు.

తాయారు అప్పుడు చూచింది. నిర్లిప్తంగా పెదిమ విరిచింది.

"చెంబు ఎందుకు జారినట్టు ?" అంది తాయారు.

అప్పటికి బాధకు నరాలు అలవాటు పడినట్టున్నాయి. మాటలు తన్నుకువచ్చాయి.

"కొంపలు అంటుకున్నట్టు నువు గావుకేక పెట్టావు. నీనోట శుభవార్త వినడం దాదాపు అలవాటులేని పని ! చెంబు జారి పడక ఏం చేస్తుంది ?" అన్నాడు మహాదేవుడు.

తన తల భాగానికి పైన గాలిలో రెండు చేతులూ జోడించింది తాయారు. "మీ తెలివికి సంతోషించాం మహాప్రభో !" అంది.

"ఇంతకూ శుభవార్త ఏమిటి తాయారూ?" నేరుగా టాపిక్‌లోకి దిగిపోయాడు మహాదేవుడు.

తాయారు కూడా మూడ్‌లోకి వచ్చేసింది. "మా నాన్న వుత్తరం రాశారు. మనకో గేదెను బేరంచేశారట !"

"గేదెనా ?" మహాదేవుడు ఆశ్చర్యపడ్డాడు. ఆశ్చర్యంలో వేళ్ళ చిట్టిన బాధ సెలవు పెట్టింది.

తాయారు శోభనం పెళ్ళికూతురు లాగా ముసిముసినవ్వులు నవ్వింది. "అవునండీ ! సాక్షాత్తూ గేదెనే ! అచ్చంగా మనకోసమే ! చిక్కటి కమ్మటి పాలు తాగి యుగాలయినట్టుంది" అంది.

"అలాగా తాయారూ! నీ సంతోషమే నాకు సగం బలం !" అన్నాడు మహాదేవుడు.

"అవునవును" కించిత్తు వ్యంగ్యం బోలెడు శృంగారం కలబోసి చూచి, "మీకు చక్కటి పెరుగు వేసి ఎంత కాలమయిందో అవి నా మనసు అల్లాల్లాడి పోతుంది. మీకు ఎలా చెప్పగలను ? ఇంత కాలానికి మన ప్రాణానికో గేదె రాబోతుంది. మన పాలిట కల్పవృక్షాన్ని బేరం చేశాడు మా నాన్న."

మహాదేవుడు తలూపాడు.

"మన పిల్లలు ఎప్పుడూ ఏవో వండి పెట్టమంటారు. నేతి సరుకులయితేనే గానీ వాళ్ళకు నచ్చవు. మాయదారి డాల్డాతో ఏం తింటాం ? మొహం మొత్తిపోయింది."

"అవును గేదె వుంటే నేతికేం కరువు ?"

"పక్కింటి పుల్లారావుగారూ అండ్ ఫేమిలీ వుడికి వుడికి చస్తారు. వాళ్ళకు డైరీఫారం పాలే... వెన్న తీసేసిన నీళ్ళే శరణ్యం."

"అదేమిటి తాయారూ ! మనమూ అదే గదా వాడుతోంది !"

"అబ్బ ! ఇప్పటి మాట కాదండి ! గేదె వచ్చిన తర్వాత కూడా ఈ దిక్కుమాలిన పాలే వాడతామా ? మా నాన్న బేరం చేశాడు కదా."

మహాదేవుడి తలలో యింతసేపు మినుకు మినుకు మంటోన్న ట్యూబ్ కాస్త వెలిగింది.

"తాయారూ! బేరం అంటావేం? యింకా కొనిపెట్ట లేదా."

"ఏం చోద్యం మాట్లాడతారండీ ! మన పెళ్ళికయిన అప్పే యింకా తీరలేదు."

మహాదేవుడు ఆశ్చర్యంగా చూచి, "మన కిద్దరు పిల్లరు పుట్టారు. ఒకడు మెట్రిక్‌కీ, మరొక్కత్తె సెవెన్త్‌కీ వెళ్తున్నారు. ఇంకా అప్పు తీరకపోవడం ఏమిటి లెద్దు ......" తిప్పుకున్నాడు.

"ఏమిటా ఆడంగి వేషాలు ! ఆయనకు బోలెడంత ఖర్చు."

"ఖర్చా ? పల్లెటూరు. నిక్షేపంలాంటి మాష్టరు గిరీ... చదివించుకోవలసింది యిక ఒక్కడినీ."

"ఏమిటా లెక్కలు ?"

"మీ నాన్న ఎక్కడయినా చిన్నిల్లు తెరిచాడేమో !"

"హవ్వ ! ఈ వయసులోనా ?"

"వయసు కాదే పిచ్చి ! మనసు ప్రధానం!"

తాయారు మొహం ఎర్రగా అయింది. "మీతో కబుర్లు వేసుకుంటే నావంట అయినట్టే! పిల్లలిద్దరూ ట్యుటోరియల్ కాలేజీ నుండి వచ్చేస్తారు! ఇంతకూ డబ్బు పంపుతారా లేదా?" అంది.

"డబ్బా ! ఎందుకు ? ఎక్కడికి ?"

"మతిమరపు మేళం ! గేదె కొనడానికి ! మా నాన్నకు !"

"ఇప్పుడా ? డబ్బు ఎక్కడిది ?"

అపరకాళిలాగా చిర్రుబుర్రు లాడింది తాయారు. అంతకంటె హెచ్చు మొత్తంలో రుసరుస లాడింది. గిరుక్కున వెనక్కి తిరిగింది. వంటింట్లోకి నడిచింది.

మహాదేవుడికి వేళ్ళ చిట్లిన బాధ తిరిగి వచ్చింది. తనివితీరా ఏడవ్వాలని సరదా పుట్టుకొచ్చింది. కాని గేదె కొనడానికయ్యేఖర్చు పచ్చివెలక్కాయలాగా గుటకకు అడ్డంపడింది.

ఆ ఖర్చు ఎంత వుంటుంది ? అంకె తెలిస్తే బాగుండును.

మహాదేవుడు తిరిగి కాళ్ళూ చేతులూ కడుక్కోవడానికి తలపడ్డాడు. మెల్లగా వంటింట్లోకి వెళ్ళాడు. తాయారు మూతి సున్నాలాగా త్రిప్పి కాఫీగ్లాసు అందించింది.

"గేదె కొనడానికి ఎంత ఖర్చవుతుంది ?" అన్నాడు మహాదేవుడు.

"ఏం ? పంపిస్తారా ?"

"తాయారూ ! మన ఆర్థిక పరిస్థితి..."

తాయారు చెంపలు వాయించుకుంటూ. "బాబూ ! నాకూ మా నాన్నకూ బాగా బుద్ధి వచ్చేలాగా చేశారు. రెండువేలవుతుంది. మా నాన్న గేదెకు అడ్వాన్సుగా పదిరూపాయలు కూడా యిచ్చేశాడు. ఆ డబ్బు కాస్తా పోతేపోతుంది" అంది.

"గేదెకు రెండువేలా ?"

"వూవ్వా ... రెండువందలే ! కబేళాకు పోవలసిన గేదెను కొనుక్కుంటాం !"

"తాయారూ ! రెండు వేలూ ఎక్కడి నుండి తీసుకురాను."

"ప్రావిడెంట్ ఫండ్ లోన్."

"ఇంటి మరమ్మత్తులనుకున్నాం కదా !"

"కో-ఆపరేటివ్ బాంకులోన్ !"

''బోలెడు వడ్డీ !''

''వెధవసంత ! చిక్కటి పాలూ, గడ్డ పెరుగూ వూరకనే వస్తాయా ? పైగా గేదెను సరిగా చూసుకున్నామంటే పాలూ, పెరుగూ అమ్ముకోవచ్చును కూడా !''

''ఆల్‌రైట్ ! రేపే లోన్‌కి అప్లికేషన్ పడేస్తాను !''

తాయారు మొహం గాస్‌లైటులాగ వెలిగింది.

మరునాడు మహదేవుడు కో ఆపరేటివ్ బ్యాంకుకు వెళ్ళాడు.

''మీకు ఎంత డబ్బు కావాలి ?'' అడిగాడు మేనేజర్.

''రెండు వేలు !''

మేనేజర్ ఎడాపెడా అంకెలువేసి, ప్లస్సులూ ఇంటూలూ చేశాడు. చివరకు యాభై పెట్టి భాగహారం చేశాడు. తటపటాయించి యువతరి బ్రాకెట్లులో రెండువేల మూడు వందల యాభై వేశాడు. కొంత సేపు కళ్ళు మూసుకుని ధ్యానించాడు.

''మీరు ఆరొందలేభై మాత్రం షేర్ కాపిటల్ కట్టాలి.'' అన్నాడు.

''మరి... ఆరొందలేభై కడితే... ఏం యిస్తారు ?''

''రు 2350 మాత్రమే !''

''అంటే పదిహేడొందలు వస్తాయన్న మాట !''

''కాదు. ఈ డబ్బు ఈ డబ్బే ! ఆ డబ్బు ఆ డబ్బే !''

''యిప్పుడు ఆ డబ్బు ఎలా వస్తుంది ?''

''ఆ డబ్బు !'' పెళ్ళున నవ్వాడు మేనేజర్. ''ఆరొందలేభై మాత్రమేనా ? అది మేమే కడతాం – అయితే మొత్తానికి వడ్డీ వేస్తాం. అంటే మూడు వేల రూపాయిలకూ చక్రవడ్డీ!''

మహదేవుడు దీర్ఘంగా నిట్టూర్చి, ''నాకు కావలసింది రెండువేలే !''

మేనేజర్ అతడి తలమీదనుండి వెనక్కి చూచి, ''మీ తర్వాత చాలమందికి లెక్కలు వేయాలి. మీరు కాస్త ప్రక్కకు వెళ్లి ఆలోచించుకోండి !'' అన్నాడు.

మహదేవుడికి చచ్చేటంత అవమాన



## మహాదేవుడిగారి మహిషం

మయింది. మేధావి ముందు నిలబడి ఆఆలు నేర్పమన్నట్టు అయింది తన పరిస్థితి.

అటుతర్వాత మహాదేవుడు మూడు రోజులు కో ఆపరేటివ్ బాంకు చుట్టూ తిరిగాడు. ప్రిప్పటం రాజీ కుదిర్చింది. బాంకువాళ్ళు పెట్టమన్నచోటనల్లా గుడ్డిసంతకాలు పెట్టాడు. వేయమన్న వేలిముద్రలు వేశాడు.

ఎవరో ముక్కూ మొహమూ తెలియని వాడిని పిలిచి "మీకు ఈయన షూరిటీ" అన్నాడు మేనేజర్.

అతడివైపు తిరిగి "మహాదేవుడుగారు మీకు షూరిటీ!" అన్నాడు. తిరిగి సంతకాల ఉద్యమం సాగింది. సామాన్యుడు మోయలేని లెడ్జర్లలో సంతకాలు పెట్టించుకున్నాడు. అవతలి వ్యక్తి ఎంతసేపూ వేలిముద్రలే వేశాడు. అదీ ఖాళీ స్థలంలో.

"బాబూ! ఈయన పేరు?" అడిగాడు మహాదేవుడు. మేనేజర్ చిద్విలాసంగా నవ్వి, "బాబు. అదే పేరు అన్నాడు."

మహాదేవుడి సదరాబాబును పరిశీలనగా చూసుకున్నాడు. అతడు యించుమించు తెలుగు సినిమాలో విలన్‌లాగా వున్నాడు. నెరిసిన గడ్డం, ఎర్రటి జీరలున్న తెల్ల కనుగుడ్లూ, ఒక కంట్లో అదనంగా పువ్వూ, గాయపడిన చెంపా, రూపాయి బిళ్ళ సైజులో కాల్చిన నుదురూ, కాకీప్యాంటూలోకి జొనిపిన పాత టెర్లిన్ చొక్కా, కాళ్ళకు ఏనాటివో ఎర్రటి కెట్లూ, కుడిచేతి మణికట్టుకు నల్లటి కాశీతాడూ ...

మహాదేవుడికి వెన్ను జలదరించింది.

"రెవెన్యూ స్టాంపులు తెచ్చారా?" అడిగాడు మేనేజర్.

"మీ దగ్గరే వుంటాయిగా వాళ్ళ. చూసెయ్యండి" అన్నాడు బాబు. కంచు బిందెలో ఇత్తడిమేకు గీతలాగా.

మేనేజర్ చురుకుగా చూచి, "అందరికీ నేనే ఎక్కడ చూడగలను?" అన్నాడు తెలుగు సినిమా డైలాగ్‌లాగా.

రెండో అర్థం బాబుకు తోచినట్టుంది. మరమేకులాగా నవ్వి, తన షూరిటీవైపు తిరిగి, "రెండు స్టాంపులకు డబ్బులు యివ్వండి. వెళ్లి తెస్తాను" అన్నాడు.

మహాదేవుడికి అతడి చొరవ ముద్దొచ్చింది. చటుక్కున అర్థరూపాయి బిళ్ళ తీసి యివ్వాలని పించింది. అయితే అతడు తిరిగి స్టాంపులు తెచ్చినప్పుడు పదిపైసలు యివ్వకపోవడం మాత్రం ద్రోహంగా తోచింది. స్టాంపు ఖర్చు సరేసరి.

రెండు వేల మూడు వందల యాభై రూపాయలతో యింటికి చేరుకున్నాడు మహాదేవుడు. ఆ సమయానికి మహాదేవుడు మామగారు ప్రత్యక్షమయ్యారు.

మహాదేవుడికి లోన్ రావడంకంటె మామ గారి రాక ఆశ్చర్యాన్ని కలిగించింది. సస్పెన్స్‌గా తోచింది.

"నేనే టెలిగ్రాం యిచ్చి రప్పించాను!" అంది తాయారు.

"ఓ!" అన్నాడు మహాదేవుడు.

"అల్లుడూ! డబ్బు తీసుకువచ్చావా?" అడిగాడు మామగారు.

మహాదేవుడు తలూపాడు. చెట్టంత మామ గారు అడిగితే అదే మహద్భాగ్యంగా అనిపించింది.

"మొత్తం ఎంత వచ్చింది అల్లుడూ.?"

అల్లుడు సత్య హరిశ్చంద్రుడిలాగా వుప్పొంగి పోయాడు. అంతేగాదు హరిశ్చంద్రుని చంపి పుట్టాననుకున్నాడు.

"మొత్తం సొమ్ము యిటివ్వు అల్లుడూ."

అల్లుడు తెలివి తెచ్చుకున్నాడు. తనమామ గారి చెయ్యి తిన్ననైన చెయ్యికాదు. ఎంత డబ్బయినా ఆ చేతిలో ఖర్చయిపోయి తీరాల్సిందే! కానీ యిప్పుడు డబ్బు మొత్తం యివ్వకుండా ఎలా తప్పించుకోవడం?

"గేదెను దొడ్లో కట్టేశారా?" అన్నాడు అల్లుడు.


"గేదెనా? డబ్బు యివ్వనిదే వదులుతాడా వాడు. ఎవడు? అమ్ముకునేవాడు!" అన్నాడు మామగారు.

తాయారు తెలివిగా అల్లుడినీ మామగారినీ


### కార్టూన్లు పంపేవారికి మనవి

కార్టూన్‌లతోపాటు స్వంత చిరునామాగల స్టాంపులు అతికించిన కవరు పెట్టి సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వార పత్రిక, గాంధీనగరం, విజయవాడ—3. అన్న చిరునామాకి టపాలో పంపాలి. వీటి పరిశీలనకు కనీసం 6 నుంచి 8 వారాలు పట్టవచ్చును. ఈలోగా, వేరుగా కాని, టపాలోగాని వీటిపై ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు ఉండదు. కార్టూన్‌లు 'టపా'లో పోయినా, దారి తప్పిపోయినా సంపాదకుని బాధ్యత వుండదు. ప్రత్యేక సంచికలకు కార్టూన్‌లు పంపేవారు కవరుమీద ఆ సంచిక పేరు ఉదహరించాలి. ఈ కార్టూన్‌లకి కూడా పై నిబంధనలు వర్తిస్తాయి.

—సం.

సుఖ దాంపత్య జీవితమునకు పెండ్లిముందు తర్వాత కలుగు నరముల బలహీనత, గుప్తరోగములకు, సుఖ దీర్ఘచర్మవ్యాధులకు, సంతానములేని సోదరీమణుల సంతానము కొరకు ఉత్తమ ఆయుర్వేద చికిత్సకై సంప్రదించండి.



FOUNDER

ప్రసిద్ధిచెందిన సెక్సువైద్యులు
**Dr. BH. M.V.S. RAO**
(Govt Regd)
ప్రతినెల ఈక్రింది తేదీలలో క్యాంప్ కలదు.


| | | | | |
|---|---|---|---|---|
| 3,4, | తేదీలలో | తిరుపతి | హోటల్ భీమాస్ | రైల్వేస్టేషన్‌వద్ద |
| 5, 6, | తేదీలలో | నెల్లూరు | హోటల్ అజంతా | ట్రంక్‌రోడ్, |
| 7 వ | తేది | ఒంగోలు | హోటల్ అభిలాష్ | జి.టి.రోడ్, |
| 8,9, | తేదీలలో | కాకినాడ | ద్వారకా లాడ్జి హోమ్ | మెయిన్‌రోడ్, |
| 10,11, | తేదీలలో | వైజాగ్ | హోటల్ డాల్ఫిన్ | డాబాగార్డెన్స్, |

**ఆశా క్లినిక్** (మేడపైన) విజయా టాకీస్‌వద్ద, విజయవాడ-2.
FOUNDER: LATE Dr. BH. HANUMANTHA RAO.

రు. 40,000 విలువచేసే బహుమతులు గెలవండి.



మొదటి బహుమతి
రాజదూత్ మోటార్ సైకిల్ లేదా రు. 9000/- నగదు.
రెండవ బహుమతి
టూ-ఇన్-వన్ స్టీరియో లేదా రు. 4000/- నగదు.



110 కాన్సొలేషన్ బహుమతులు
(i) ఏటన్ మిక్సర్ గ్రైండర్, తగ్గింపు ధర రు. 265/- లేదా
(ii) ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్ రు. 180/- లేదా
(iii) అమెరికన్ డిజైన్ చీర రు. 80/- విలువ చేసేది.



ఈ ప్రకటన ధ్యేయం అమ్మకాలను పెంచటం.
ఈ క్రింద మూడు వరుసల్లో, ఏ పక్కనుంచి కూడినా 57 వచ్చే విధంగా 15 నుంచి 23 వరకే అంకెలు వాడేం.
18+23+16 = 57 ఉదాహరణకి
17 19 21
22 15 20
మీరు చేయవలసిందల్లా : ఇదే విధంగా ఎటు చూసినా 60 వచ్చే విధంగా, మూడు వరుసల్లో 16 నుంచి 24 వరకూ అంకెలు వాడాలి.

నిబంధనలు :
ఒక కుటుంబం నుంచి ఒకే ఒక ఎంట్రీ మాత్రమే అంగీకరిస్తాం. ఫలితాలు తెలవగానే విజేతలకు తెలియబరుస్తాం. యాజమాన్యం వారిదే తుది నిర్ణయం. మీ ఎంట్రీలను 10 రోజుల్లో పంపండి. మీ చిరునామాను ఇంగ్లీషులోగాని, హిందీలోగాని మాత్రమే వ్రాయండి.

**NATIONAL TRADING CO.**
**Post Box No. 2715. Karol Bagh, New Delhi-5.**

# మహాదేవుడిగారి మహిషం

మార్చి మార్చి చూస్తోంది. డబ్బు పంపిణీ వ్యవహారాల్లో ఆమె చటుక్కున ఎవరికీ దొరకదు. తరువాత ఎటు తిరిగి ఎటు వచ్చినా ఆమె కాచుకోగలదు.

అల్లుడు రెండు వేల రూపాయలూ లెక్క కట్టి తీసి మామగారికి అందించాడు. మామగారు మరల లెక్కపెట్టాడు.

"రెండు వేలు !" అన్నాడు ఆ సంగతి అప్పుడే కనిపెట్టినట్టు.

"ఎప్పుడు తీసుకువద్దాం మామయ్యా గేదెను ?" అడిగాడు మహాదేవుడు.

"ఏదీ యింకా మూడు వందలు కావాలి కదా !"

"రెండు వేలే కదా అన్నారట !"

"అప్పుడు. యిప్పుడో మరో ఆయిద పెంచాడు. బ్రహ్మాండమైన గేదె ! నల్లగ పాషాణంలాగా వుంటుంది. వెడల్పయిన తొంటి భాగం. పొడుగు. నీ యిల్లు పాల సముద్రం అనుకో. మూడు వందలకు సెటిల్ చేశాను !"

మహాదేవుడు తన భార్యవంకా ఉరఫ్ ఆయన కూతురివంకా చూశాడు.

ఆమె 'పాల సముద్రము' తన్మయత్వంలో వుంది.

మహాదేవుడికి ఒంటరిగా మామగారితో పోరాటం హితవు కాలేక పోయింది. మూడు వందలూ తీసి చేతిలో పెట్టాడు. ఆ రాత్రి మామగారికి స్పెషల్ భోజనానికి పై యాభై రూపాయిలూ రెక్కలు తెచ్చుకున్నాయి. మామ గారికి కక్కా కొరికాక రమ్ము కొట్టడం చిన్న అనవాయితీ వుంది మరి !

ఎట్టకేలకు మహాదేవుడి ఇంటికి గేదె వచ్చింది. అది నిజంగా నల్లటి నాపరాయే ! కండ పొడుగు కాదు. తాయారు రోజంతా ముచ్చట ప్రదర్శిస్తూనే గడిపింది.

"మా నాన్న ఎంత మంచి గేదెను కొని పెట్టాడండీ ! చూలుతో వుంది. త్వరలో ఈను తుంది. మన పాల కరువు తీరుతుంది !" అంది తాయారు.

"నెలకు మాటవరుసకైనా అయిదు రూపాయల కటింగ్ !" గొణిగాడు మహాదేవుడు.

"పాలు రోజుకీ అయిదు రూపాయిలు కావడం లేదు ?"

"మేత రోజుకి పది రూపాయిలు పెడితే అంతో యింతో అదే మనకు తిరిగి యిస్తుంది!"

"ఎప్పటికి యీనుతుందట ?"

"మరో నెలకు."

"అంటే మేత ఖర్చు మూడొందల రూపాయలు !"

"అవును ! ఆ మాత్రం భరించలేకపోతే ఎలా ?"

"ఎక్కడి నుండి తీసుకురాను ?"

తాయారు చిరాకుగా చూచింది. "తీరా గేదెను కొన్న తర్వాత మేత మానేస్తామా ? ఇంట్లోకి తెచ్చిన జీతంతోనే సర్దుకుందాం. తర్వాత సంగతి చూసుకో వచ్చును" అంది.

మహదేవుడు గేదెకు కావలసిన చిట్టూ, తవుడూ, గడ్డీ కొన్నాడు. పశువు వుండటానికి వీలుగా పాక వేశాడు. కావడానికి ఆ రోజే మూడు వందలయింది. ఈనబోతోన్న పశువు కావడంతో ప్రత్యేక శ్రద్ధ కావాలంది తాయారు. మహదేవుడు మనిషిని పెట్టాడు. పిల్లలకు చదువులు దెబ్బ తినకూడదంది తాయారు. మరో అయిదు వందల రూపాయిలు అప్పు చేశాడు మహదేవుడు. ఎలా అయితేనేం నెల రోజులు గడిచాయి. తర్వాత మరో అయిదు రోజులు గడిపింది గేదె. ఇంటి చుట్టూ దోమల మోత పెరిగిపోయింది.

చిట్టచివరకు మోయవలసినంత కాలమూ మోసి మరీ ఈనింది గేదె. పెయ్యదూడ. మహదేవుడు తన కష్టాలు గట్టెక్కినట్టు నిట్టూర్చాడు.

"ఆ హా ! జున్నుపాలు !" కేరింతలు కొట్టారు పిల్లలు.

తాయారు తృప్తిగా జున్ను వండింది. అంత కాలమూ ఎవరికి ఎవరుగా వున్న వాళ్లంతా మహదేవుడిని చుట్టుముట్టారు.

"రెండో పూట జున్నుపాలు మాకు యివ్వండి !"

"మూడోపూటవి మాకు !"

"లీటరు ఎలా యిస్తారు ?"

"మాకూ రోజూ వాడుకగా పోస్తారా ?"

"వాడకం పాలు లీటర్‌కి ఎలా తీసుకుంటారు ?"

"మీ యింట్లో గేదె వుండటం మా వీధికే అదృష్టం."

"మిగతా పాల వాళ్లకంటె బేరం కాస్త చూచీ చూడనట్టు పోనివ్వండి !"

మహదేవుడు వుబ్బితబ్బిబ్బయాడు సిటీలో గేదెకు యింత విలువ వుందా ! ఆశ్చర్యం. తెలివైనదే ! తన గేదె మీద బాకీ ఒక ఏడాది లోగా తీరిపోవచ్చును. ఆటుతర్వాత అంతా ఆదాయమే ! మహదేవుడిని చూచి నల్లనాపరాయి ఆప్యాయంగా అరిచేది.

నల్లనాపరాయి లాంటి గేదె అయితే ఏంగాక పాలు యివ్వడంలో మహదేవుడి గేదె ఆ వీధిలోని గేదెల పాల రికార్డును బద్దలుకొట్టింది. పిల్లల దగ్గరకువెళ్లినా పొడవదు. కుడితి ఆలస్యమయినా అల్లల్లాడిపోదు. అంతేకాదు యింట్లో పాడి పొంగి పొరలుతోంది.

తాయారు మహముచ్చట పడిపోయింది. గేదెను యింటి చుట్టూ స్వేచ్ఛగా తిరిగే వీలు కల్పించింది. గేదె కూడా అత్యంత విశ్వాస పాత్రంగా ప్రవర్తిస్తూనే వచ్చింది. గేదెను ఆలనాపాలనా చూచేవాడు రాకపోయినా తాయారు సర్దుకు పోగలుగుతోంది.

"గేదె యిచ్చే పాలతోనే మేత ఖర్చు కొట్టుకు పోతోంది. రోజుకు పదిరూపాయలు మిగులుతున్నాయి. సంవత్సరానికి మూడువేలు వేసుకోండి... చచ్చు... సంభావన ... తాయారు మురిపెంగా గొంతు వణికింది.

అదేరోజు ఆమె కోపంతో, భయంతో, ఆవేశంతో, ఉద్వేగంతో వణికిపోయే పరిస్థితి ఎదురయింది. గేదె మాయమయింది: దూడతో సహా కనబడకుండా పోయింది. మహదేవుడూ, తాయారూ, పిల్లలూ గేదె కోసం శోకాలు పెట్టారు. అల్లల్లాడిపోతూ తిరిగారు. గేదె చిరునామా దొరకలేదు.

తాయారు తిండి మానేసింది.

"అమాయకప్పీనుగు ! ఎవడో తోలుకు వెళ్లిపోయాడు బుద్ధిమాలిన వెధవ ! సర్వస్వం నాశనమైపోయింది. ఎవరితో చెప్పుకోవాలి ?" వగర్చింది తాయారు.

"పోలీసులకు రిపోర్ట్ యిద్దాం !" అన్నాడు మహదేవుడు.

"హమ్మనాయనోయ్ ! దిక్కుమాలిన సంత పోలీసు లొద్దు బాబోయ్ !"

"అయితే ఏంచేద్దాం ?"

"వెతికించుదాం ! మనుషులను పెడదాం !"

"ఇదో వడ్డీ."

"మరి ఏం చేస్తాం ? అసలు లాక్కోవా లంటే అంతేమరి."

మహదేవుడు నిట్టూర్చాడు. తల రోట్లో పెట్టాడు తాను. రోకటిపోటుకు వెరచి ప్రయోజనం లేదు: ఇద్దరు మనుషులను ఏర్పాటు చేసుకున్నాడు. ఆఫీసుకు సెలవు పెట్టాడు. రెండు రోజులూ అంటే అక్షరాలా నలభై ఎనిమిది గంటలపాటు తిరిగాడు కాని ఫలితం కుదరలేదు.

వారం రోజులయింది. తాయారు చిక్కిశల్య మయింది.

"పోతే పోయింది గేదె ! నువు ఆరోగ్యం పాడుచేసుకుంటే ఎవరికి నష్టం ?" అన్నాడు మహదేవుడు.

తాయారు ఎంగిలిపడింది. భార్య బాధ చూడలేక మహదేవుడు మరల సెలవు పెట్టి తిరిగాడు. గేదెతో తిరిగివచ్చాడు.

"హయ్యో ! ఈ గేదె మనది కాదండి !" అంది తాయారు.

"పోనియ్ తాయారూ ! మన గేదెకు బదులుగా దొరికింది. మనమే వుంచుకుందాం !" అన్నాడు మహదేవుడు.

మహదేవుడు వెంటపెట్టుకువచ్చింది ఎర్రగేదె.

"ఎవరిదో పాపం! పాడిగేదె తప్పిపోయింది!" అంది తాయారు.


"దూడ లేదేం ?" అన్నాడు మహదేవుడు.


"దొమ్మ రోగం తగిలి పోయివుంటుంది. ఈ వూరి పాలవాళ్ళలాగా దూడబొమ్మ చేయించండి !" అంది తాయారు.

మహదేవుడు దూడ బొమ్మ చేయించుకు వచ్చాడు.

తాయారు తిరిగి ముచ్చటపడటం మొదలు పెట్టింది. అయితే ఆ ముచ్చట ఒకనాటి సుప్రభాతంలో రగడగా మారింది. ఎర్రగేదె తప్పిపోయినవాళ్ళు మహదేవుడి యింటిమీదకు దండయాత్రకు వచ్చారు.

ఎర్రగేదె దూడని చంపినందుకూ, ఆ దూడబొమ్మ చేయించి మూడు నెలల నుండీ



# ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

## సీతాదేవి అగ్నిప్రవేశం

సీతాదేవి మహాపతివ్రత. అనసూయ వంటి మహాపతివ్రతల ప్రశంసలను పొందినది. భర్తను విడవలేక — పతిసేవకై అతనితో పాటు అరణ్యానికి వచ్చిన ఉత్తమురాలు. ఆమె పాతివ్రత్యాన్ని గురించి శ్రీరామునికి తెలిసే ఉన్నది. అయినా, ఆమె అగ్ని ప్రవేశం ఎందుకు చెయ్యవలసి వచ్చింది ?

ఈ విషయం ఆలోచించదగినదే !

ఆమె గొప్ప పతివ్రత అయినా తప్పు పనులు చేసింది. వాటివలన ఆమెకు పాపం సంభవించింది. ఆ పాపానికి ఫలం అనుభవించవలసి వచ్చింది. ఎంతవారికయినా కర్మఫలం అనుభవానికి వచ్చి తీరుతుంది.

ఆమె చేసిన తప్పులు ఏమిటంటారా ?

మాయా మృగాన్ని వెంటాడి, దానిని పట్టుకొనుటకు శ్రీరాముడు పర్ణశాలనుండి బయలుదేరేటప్పుడు సీతాదేవితో — ఎట్టి పరిస్థితులలోనూ గుమ్మందాటి అవతల అడుగు పెట్టవద్దని గట్టిగా చెప్పాడు. తాము నివసిస్తూ వున్న దండకారణ్యం మాయల మారులైన రాక్షసులకు నివాసమనీ, ఆ అడవిలో సన్న్యాసులు భిక్షానికి రావడం




అసంభవమనీ ఆమె తెలుసుకోవలసి ఉన్నది. ఆమె తన్ను తల్లిగా భావించి సేవచేస్తూ ఉన్న లక్ష్మణుని నానా దుర్భాషలూ ఆడి అక్కడినుంచి తరిమివేసింది. భర్త ఆజ్ఞను లెక్కచెయ్యక ద్వారం దాటి బయటికి, సన్న్యాసి వేషంలో ఉన్న రావణునికి భిక్షం వెయ్యడానికి బయటికి వచ్చింది. ఈ తప్పుల వల్ల ఆమెకు పాపం సంభవించింది. ఆ పాపానికి ఫలితంగా ఆమె అగ్ని ప్రవేశం చెయ్యవలసి వచ్చింది.

సీతాదేవియందు ప్రగాఢమైన ప్రేమగల శ్రీరాముడు కఠిన హృదయుడై ఆమెను అగ్నిప్రవేశం చేసి శపథం చెయ్యవలెనని కోరడం కూడా, ఆమె దోషాల ఫలితమే ! అంతేకాక, ఆమె పరగృహ నివాసానికి ప్రజలు ఆమె శీలాన్ని శంకించకుండా, ఆమె పరిశుద్ధతను చాటడంకోసమే శ్రీరాముడు ఈ విధంగా కోరాడని కూడా చెప్పవచ్చును.

ఎంత చిన్నతప్పు చేసినాసరే, దాని ఫలాన్ని అనుభవించడం ఎంతటివారికైనా తప్పదని దీనివల్ల మనం తెలుసుకోవలసి ఉన్నది.

---

పాలు వాడుకుంటోన్నందుకూ జమిలిగా పోలీసు కేసు పెట్టారు ఎర్రగేదె మనుషులు.

మహాదేవుడు చిక్కులలోపడ్డాడు. పోలీసు స్టేషన్‌కి నడిచాడు. ఎర్రగేదెవాళ్ళు కోర్టుకు కూడా యీడ్చిపారవేస్తానన్నారు.

మహాదేవుడు పోలీసు స్టేషన్‌లో ప్రవేశిస్తూనే కర్ణపేయమైన పిలుపు విన్నాడు. ఆ పిలుపు నల్లరాయిలాంటి తన గేదెది ! పోలీసులు అతడి ఆప్యాయతను గుర్తించేశారు.

"ఈ గేదె మీదా ?" అడిగాడు హెడ్ కానిస్టేబులు.

మహాదేవుడు అమాయకంగా తలూపాడు.

"మీ నల్ల గేదె తప్పిపోయిందని ఎర్ర గేదెను అపహరిస్తారా ?" అన్నాడు హెడ్ కానిస్టేబులు.

"అపహరించలేదు సార్ ! ఎర్ర గేదె దొరికింది !"

### మహాదేవుడిగారి మహిషం

"మీ గేదె పోయినట్టూ ఆ గేదె దొరికినట్టూ పోలీసులకు చెప్పవద్దా ?"

"ఆ విషయం తెలియదు సార్ !"

"మరేం తెలును ! ఎర్ర గేదె దూడను చంపెయ్యడం తెలుసా ? దూడ చర్మతోం బొమ్మ చేయించడం తెలుసా ?"

మహాదేవుడు నీళ్ళు నమిలాడు.

"మీ నల్ల గేదె పోలీస్ స్టేషన్‌లో రెండు వారాలను నుండి వుంది తెలుసా ?"

"తెలియదు సార్ ! దాని కోసం వెతికి వెతికి అలసిపోయాం సార్ ?"

"ఈ రెండు వారాల నుండి దాన్ని పోషించడానికి మా వాళ్ళూ అలసిపోయారు. స్టేషన్‌కి అయిదు వందలు ఖర్చయింది. దానికి తోక దూడ ఒకటే !"

"మా ఎర్రగేదె గురించి మాట్లాడరేం?" అన్నారు ఎర్రగేదె మనుషులు.

"ఆ విషయం కోర్టుకు వేసేస్తాం ! ఏ గేదెల తగాదా మేం తీర్చలేం! మహాదేవుడుగారూ. అయిదు వందలు తీసుకువచ్చి గేదెను తోలుకు వెళ్ళండి. లేకపోతే దాన్ని వేలం పాడవలసి వస్తుంది" అన్నాడు హెడ్డు.

చచ్చిచెడి గేదెల మేళంలోంచి బయటపడి నల్లగేదెతో దాని దూడతో యింటికి వచ్చాడు మహాదేవుడు.

తాయారు మరల ముచ్చటగా పాలగిన్నెతో పొదుగు దగ్గర కూర్చుంది.

నల్ల నాపరాయిలాంటి గేదె ఫెడీల్‌మని తన్నింది. దానాదీనా తేలిందేమంటే పోలీసుల రక్షణలో గేదె పాలు యిగిరిపోయాయి ! గేదె దండోపాయం నేర్చుకున్నదసీమా.

మహాదేవుడు గేదెమా క్రిందపడిన తాయారునూ మార్చి మార్చి చూడసాగాడు.★